# ఆకాశవాణి, ప్రాంతీయ వార్తా విభాగం

## విశాఖపట్నం కేంద్రం

## జాతీయ వార్తలు

తేదీ:  16-05-2025                    సమయం : రాత్రి 8 గం. 30 ని. లు

## ముఖ్యాంశాలు

- ❖ సృజనాత్మకత, భావుకత అనేవి భారతీయ సాహిత్యంలో మిళితమై ఉన్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
- ❖ భారత వైమానిక దళం ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆదర్శప్రాయమైన ధైర్యాన్ని ప్రదర్శించిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.
- ❖ సిక్కిం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు.
- ❖ 'ఆపరేషన్ సిందూర్' విజయం సందర్భంగా భారత సాయుధ దళాల ధైర్యం, త్యాగాలను గౌరవిస్తూ... దేశవ్యాప్తంగా 'తిరంగ యాత్ర' ను చేపట్టారు.

==============================

సృజనాత్మకత, భావుకత అనేవి భారతీయ సాహిత్యంలో మిళితమై ఉన్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. 2023 సంవత్సరానికి గాను 58వ జ్ఞానపీఠ్ అవార్డులను ఈరోజు న్యూఢిల్లీలో రాష్ట్రపతి ప్రదానం చేశారు. సంస్కృత పండితుడు జగద్గురు రాంభద్రాచార్య ప్రఖ్యాత ఉర్దూ కవి, గేయ రచయిత గుల్జార్ ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికయ్యారు. సాహిత్య రంగంలో వారి అత్యుత్తమ కృషికి గాను వీరిని ఈ అవార్డుతో సత్కరించారు. ఈ సందర్భంగా భారతదేశంలో సాహిత్యానికి ఎంతో గుర్తింపు ఉందని రాష్ట్రపతి పేర్కొంటూ...

(వాయిస్ 37 సెకన్లు)

==============================

భారత్ అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఈ నెల 18వ తేదీన షార్ నుంచి పీఎస్ఎల్‌వీ-సి-61ను రాకెట్ ను ప్రయోగించనుంది. దీని ద్వారా భూ పరిశీలన ఉపగ్రహం (ఈఓఎస్) రిశాట్-18ను కక్ష్యలోకి ప్రవేశపెట్టనున్నారు. రేపు ఉదయం 7 గంటల 59 నిమిషాలకు ఈ మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. నిరంతరాయంగా 22 గంటల పాటు కొనసాగిన తర్వాత ఆదివారం ఉదయం 5 గంటల 59 నిమిషాలకు గంటలకు రాకెట్ నింగిలోకి వెళ్లనుంది. ఈ ప్రయోగ

ఏర్పాట్లను ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ పర్యవేక్షిస్తున్నారు. కాగా ఈ సంవత్సరం జనవరిలో 100 రాకెట్ ప్రయోగాల మైలురాయిని అందుకున్న ఇస్రో 101వ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది.

=============================

భారత వైమానిక దళం ఆపరేషన్ సిందూర్ సమయంలో ఆదర్శప్రాయమైన ధైర్యాన్ని ప్రదర్శించడమే కాకుండా భారతదేశ రక్షణ సామర్థ్యాలకు నూతన ప్రమాణాలను నెలకొల్పిందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈరోజు గుజరాత్‌లోని భుజ్ ఎయిర్ బేస్‌లో భారత వైమానిక దళ అధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత సైన్యం పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారన్నారు. ఈ ఆపరేషన్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిందని తెలిపారు. సరిహద్దులు దాటకుండానే ఉగ్ర శిబిరాలను కూల్చివేసి దేశ రక్షణ వ్యవస్థ సాంకేతికతను ప్రపంచానికి తెలియజేసిందని కేంద్రమంత్రి పేర్కొంటూ...

(వాయిస్ 30 సెకన్లు)

=============================

జాతీయ భద్రత, ఇంటెలిజెన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పటిష్టతకు భారత ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. న్యూఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లో నూతన మల్టీ-ఏజెన్సీ సెంటర్ (MAC)ను ఈరోజు హోంమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ వ్యూహాత్మక్మ వృద్ధి, నిర్వహణ సామర్థ్యాలకు 'ఆపరేషన్ సిందూర్' ఒక ఉదాహరణని అన్నారు. ఈ ఆపరేషన్ విజయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృఢ సంకల్పం, కచ్చితమైన, సకాలంలో అందిన ఇంటెలిజెన్స్ సమాచారం, భారత సాయుధ దళాల బలం కారణాలని అమిత్ షా ప్రశంసించారు. ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ) ఆధ్వర్యంలో కొత్తగా ప్రారంభించిన మల్టీ ఏజెన్సీ సెంటర్ దేశవ్యాపంగా ఉన్న వివిధ భద్రతా సంస్థలు, నిఘా ఏజెన్సీల మధ్య సమచార మార్పిడి, సమన్వయానికి కృషి చేస్తుంది.

విరామం

=============================

పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం సందర్భంగా భారత సాయుధ దళాల ధైర్యం, త్యాగాలను గౌరవిస్తూ... దేశవ్యాప్తంగా 'తిరంగ యాత్ర' ను చేపట్టారు.

కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి ఎల్. మురుగన్ ఈరోజు త్రిపురలో దక్షిణ త్రిపుర జిల్లా బెలోనియాలో జరిగిన తిరంగ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు.

కేరళలోని కొచ్చిలో జరిగిన “తిరంగ యాత్ర”లో మాజీ సైనికులు, విద్యార్థులు సహా పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో తిరంగా ర్యాలీని చేపట్టారు. ఈ ర్యాలీ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి బెంజ్ సర్కిల్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఉగ్రవాదాన్ని అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అన్నారు. భారత సాయుధ దళాలు ఆపరేషన్ సింధూర్ ద్వారా తమ పరాక్రమాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పారని ముఖ్యమంత్రి తెలియజేస్తూ...

(వాయిస్ 34 సెకన్లు)

=============================

సిక్కిం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అపరిమితమైన సహజ సౌందర్యంతో సిక్కిం రాష్ట్ర సాంస్కృతి, వారసత్వం, ప్రజల ఆప్యాయత పట్ల విస్తృత ప్రశంసలు అందుకుంటుందని రాష్ట్రపతి సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. సిక్కిం ప్రకృతితో సామరస్యపూర్వక సహజీవనాన్ని ప్రదర్శిస్తూ... స్థిరమైన అభివృద్ధికి ఉదాహరణగా నిలుస్తుందని రాష్ట్రపతి పేర్కొన్నారు.

ప్రశాంతమైన సౌందర్యం కలిగిన సిక్కిం గొప్ప సాంస్కృతిక సంప్రదాయాలు, శ్రమజీవులతో ముడిపడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ రాష్ట్రం విభిన్న రంగాలలో పురోగతి సాధించిందని సామాజిక మాధ్యమంలో ప్రధానమంత్రి పేర్కొన్నారు.

==============================

జమ్మూ కాశ్మీర్‌లోని బుద్గాం జిల్లాలో ముగ్గురు అనుమానిత ఉగ్రవాదులను భద్రతా బలగాలు ఈరోజు అదుపులోకి తీసుకున్నారు. వీరికి నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో సంబంధాలున్నాయని తెలిపాయి. ఈ ప్రాంతంలో వీళ్లు ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడటమే కాకుండా.. యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ ముగ్గురుని ముజామిల్ అహ్మద్, ఇషాక్ పండిట్, మున్నీర్ అహ్మద్‌గా గుర్తించామన్నారు. వీరిని మగమ్‌లో అరెస్ట్ చేశామని, వీరి వద్ద నుంచి పలు ఆయుధాలను స్వాధీనం చేసుకుని... విచారిస్తున్నామని భద్రతా దళాలు తెలిపాయి.

==============================

శాంతి చర్చల సందర్భంగా ఆమోదించలేని డిమాండ్లను రష్యా ప్రతిపాదిస్తోందని ఉక్రెయిన్ ఆరోపించింది. 3 సంవత్సరాలుగా కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికే చర్యల్లో భాగంగా ఇస్తాంబుల్ వేదికగా ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు ఈరోజు మొదలయ్యాయి. ఈ సందర్భంగా ఏ విధమైన పురోగతి లేకుండానే చర్చల నుంచి విరమించాలనే ఉద్దేశంతో రష్యా ఆమోదించలేని డిమాండ్ల ప్రతిపాదించిందని ఉక్రెయిన్ పేర్కొంది. అమెరికా, ఈయూతో పాటు ఇతర దేశాలు ప్రతిపాదించినట్లుగా కాల్పుల విరమణ తక్షణం అమల్లోకి రావడం, దౌత్యానికి ఓ మార్గం సుగమం చేయడంపై తాము దృష్టి పెట్టామని వెల్లడించింది. కాల్పుల విరమణను పూర్తి స్థాయిలో అమలు చేయాలంటే తమ నియంత్రణలో ఉన్న భూభాగం నుంచి బలగాలను ఉపసంహరించుకోవాలని రష్యా కోరుతోందని తెలిపింది. కాగా ఈ చర్చలకు ఉక్రెయిన్ తరఫున రక్షణ మంత్రి రుస్తెమ్ ఉమెరోవ్ నేతృత్వంలోని బృందం పాల్గొనగా.. రష్యా నుంచి అధ్యక్షుడి ప్రతినిధి వ్లాదిమిర్ మెడిన్‌స్కీ పాల్గొన్నారు.

==============================

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈరోజు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ ఉదయం 82 వేల 530 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమై.. చివరికి 200 పాయింట్ల నష్టంతో 82 వేల 330 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 42 పాయింట్ల నష్టంతో 25 వేల 019 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 3 పైసలు బలపడి 85.51గా ఉంది.

==============================
==============================